

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

కొత్త కరెంట్ పాలసీ అంటే పాత పద్ధతేనా?

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజకీయం అంటే ఆటలు
- తెలంగాణ ప్రజల బతుకుదెరువు కోరేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
- మెదక్ జిల్లా జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో హరీశ్‌రావు

మనోహరాబాద్, జనవరి 12: కొత్త విద్యుత్తు పాలసీ తెస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు మళ్లీ దొంగరాత్రి బావుల కాడ కరెంటు కోసం ఎదురుచూసే పరిస్థితి తెస్తుందా? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రూపాయి బిల్లు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చేదేమిటని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ పదేండ్ల పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని వివరించారు. ప్రభుత్వ దవాఖానలను బాగు చేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రాజకీయం ఎక్కువ, అధికారం అంటే మక్కువ, రాజకీయం అంటే వాళ్లకు గేమ్ లాంటిదని విమర్శించారు. బీఆర్ఎస్‌కు రాజకీయం అంటే తెలంగాణ ప్రజల బతుకుదెరువు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. తెలంగాణకు కష్టమొచ్చినా, ఆపదొచ్చినా ఢిల్లీలో కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. ఓడిపోయినంత మాత్రాన తెలంగాణ ప్రజలను విడిచిపెట్టిపోమని, ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలిచి అసెంబ్లీలో గొంతు విప్పుతామని చెప్పారు. ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మెదక్ జెడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమతలతాశేఖర్‌గౌడ్, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్యారెంటీ దరఖాస్తులు గాయబ్

మొదటిపేజీ తరువాయి...

పంచాయతీ కార్యదర్శి శేఖర్

నర్సింగాపూర్ కార్యదర్శి జనగాం శేఖర్‌కు గ్రామ బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇటీవల జరిగిన ప్రజాపాలనలో మర్లకుంట గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను మండల పరిషత్తులో ఆన్‌లైన్ చేస్తున్నారు. ఈ బాధ్యతలను మండలాధికారులు పూర్వపు కార్యదర్శి లక్ష్మణ్‌కు అప్పగించారు. ఆయన గురువారం ఆన్‌లైన్ చేస్తుండగా ఓ దరఖాస్తు కట్ట కనిపించలేదు. దీంతో ఓ మండలాధికారి సెల్‌ఫోన్ నుంచి ఇన్‌చార్జి సెక్రటరీ శేఖర్‌కు ఫోన్ చేశారు. 'ఇందుకు నీదే బాధ్యత' అంటూ దుర్భాషలాడారు. ఈ క్రమంలో శుక్రవారం బోయినపల్లి మండల పరిషత్తులో ఎంపీవో తిలక్ వీరిద్దరితో మాట్లాడుతున్నారు. ఇదే సమయంలో అధికారులు చూస్తుండగానే ఇద్దరు కార్యదర్శులు కొట్లాటకు దిగారు. ఒకరిపై ఒకరు చేయిచేసుకొన్నారు. అనంతరం నేరుగా ఠాణాకు వెళ్లి పరస్పరం ఫిర్యాదు చేసుకొన్నారు. ఈ విషయమై ఎంపీవో తిలక్‌ను వివరణ కోరగా.. సంప్రదించగా.. గొడవ జరిగింది నిజమేనని చెప్పారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తానని పేర్కొన్నారు. పోయిన దరఖాస్తుల కట్ట దొరికిందని చెప్పుకొచ్చారు. అయితే, నిజంగా ఆ దరఖాస్తుల కట్ట దొరికిందా? లేదా ఎంపీవో కావాలని ఆ విధంగా చెప్పారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నగరం.. పల్లెబాట

సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది. హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు, ఏపీకి వెళ్లే నగర వాసుల వాహనాలు బారులు దీరాయి. ఇప్పటికే సెలవులు ప్రకటించడంతో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ కనిపించింది. పండుగ నేపథ్యంలో శుక్రవారం రాత్రి వరకు 50 వేల వాహనాలు వెళ్లనున్నట్టు జీఎంఆర్ అధికారులు అంచనా వేస్తున్నారు.

– హైదరాబాద్/చౌటుప్పల్

కొయినా నీళ్ల వెనుక మహా మతలబు

మొదటిపేజీ తరువాయి...

విద్యుత్తు ఇవన్నీ కలుపుకున్నా మన రాష్ట్ర విద్యుత్తు అవసరాలకు సరిపోవడం లేదు. గరిష్ఠంగా మన వినియోగం రోజూ 250 నుంచి 300 మిలియన్ యూనిట్ల మధ్యన ఉంటున్నది. మనకు వస్తున్న విద్యుత్తు 200 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. దీంతో సగటున 50 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్తు కొరత ఏర్పడుతున్నది. అందుకే రోజూ బహిరంగ మార్కెట్లో సగటున 50 మిలియన్ యూనిట్ల వరకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. ఆయా సమయాల్లో లభించే విద్యుత్తు, డిమాండ్‌ను బట్టి గరిష్ఠంగా యూనిట్‌కు రూ.12 వరకు ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తున్నారు. సగటున చూస్తే యూనిట్‌కు రూ.6 వరకు చెల్లించాల్సి వస్తున్నది.

ఒక టీఎంసీతో 40 మిలియన్ యూనిట్లు

మహారాష్ట్రలోని కొయినా డ్యాం పశ్చిమ కనుమల్లో ఉన్నది. ఇది సుమారు 2000 అడుగుల ఎత్తైన పర్వతాల మధ్యలో ఉండటం వల్ల దీనిపై నిర్మించిన జల విద్యుత్తు కేంద్రాల సామర్థ్యం 1960 మెగావాట్లు. పైగా ఒక్కో జల విద్యుత్తు కేంద్రం ద్వారా విడతలవారీగా విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలోనే ఒక టీఎంసీ నీటితో ఇక్కడ (పశ్చిమం వైపు) 40 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. కృష్ణా నదిలోకి కొయినా నీటిని వదిలితే శ్రీశైలం డ్యాం వద్ద 4 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. కానీ జూరాలలో ఒక టీఎంసీతో 1.5 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేయగలం. పైగా జూరాలలో ఉత్పత్తి అయ్యే కరెంటులో 50 శాతం కర్ణాటకకు ఇవ్వాలనే ఒప్పందం ఉన్నది. ఇప్పటివరకూ అలాగే ఇస్తూ వస్తున్నాం. అంటే ఇక్కడ కూడా ప్రత్యామ్నాయంగా విద్యుత్తును ఉత్పత్తి చేసి సరఫరా చేయడం సాధ్యం కాదు. అది చాలా స్వల్పం అవుతుంది.

కృష్ణా నది వెంట జల విద్యుత్తు ఉత్పత్తి

ఎక్కడో 11 వందల కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న కొయినా డ్యాం నుంచి 30 టీఎంసీల నీటిని తెలంగాణకు విడుదల చేస్తే.. అందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్తును ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్రకు ప్రతిపాదించింది. మన దగ్గర మిగులు విద్యుత్తు లేదు. కనుక ఆ నీరు ప్రవహించే కృష్ణా నది వెంట జల విద్యుత్తును ఉత్పత్తి చేసి మహారాష్ట్రకు ఇవ్వడం మరో మార్గం. మన రాష్ట్రం పరిధిలో అప్పర్ జూరాల, లోయర్ జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్, పులిచింతలలో మాత్రమే జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశం ఉన్నది. ఇప్పుడు తాగునీటి కోసం మాత్రమే నీటిని అడుగుతున్నాం

కర్ణాటకకు అవకాశం?

ప్రస్తుతం కర్ణాటకలో విద్యుత్తు సంక్షోభం నెలకొన్నది. ఒకవేళ మన ప్రతిపాదనకు స్పందించి మహారాష్ట్ర 30 టీఎంసీల నీటిని విడుదల చేస్తే.. ఆ నీరు కర్ణాటక గుండా కృష్ణానదిలో తెలంగాణ సరిహద్దు ప్రాజెక్టు అయిన జూరాల వరకు రావాలి. అంటే మహారాష్ట్ర విడుదల చేసిన నీరు నారాయణ్‌పూర్, ఆల్మట్టి డ్యాముల నుంచి రావాల్సిందే. ఇక్కడ కర్ణాటకకు జల విద్యుత్తు కేంద్రాలున్నాయి. ప్రత్యామ్నాయంగా విద్యుత్తును ఇస్తామని చెప్పింది తెలంగాణే కావచ్చు. కానీ అప్పనంగా కర్ణాటకకు జల విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే అవకాశం చిక్కుతుంది. తప్పకుండా జల విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటుంది. అలా చేస్తేనే నీళ్లు దిగువన ఉన్న మనకు చేరుతాయి. ఇలా చూసుకుంటే కర్ణాటకు లాభం కలిగించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నంగా ఈ తరహా ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చిందా? అనే అనుమానాలు బలపడక తప్పదు.

కనుక.. జూరాల (234 మెగావాట్లు), లోయర్ జూరాల (240 మెగావాట్లు), శ్రీశైలం (900 మెగావాట్లు)లో మాత్రమే జల విద్యుత్తుకు అవకాశం ఉన్నది.

1200 మిలియన్ యూనిట్లకు రూ.700 కోట్లు ఖర్చు

30 టీఎంసీల నీటితో మహారాష్ట్ర 1200 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. ఒకవేళ ఒప్పందమే కుదిరితే 1200 మిలియన్ యూనిట్ల విద్యుత్తును మనం అందించాల్సి ఉంటుంది. రెండు మార్గాల్లో అవకాశాలు లేకపోవడంతో, మిగిలింది ఆ విద్యుత్తుకు అయ్యే ఖర్చును మనం భరించడమే. బహిరంగ మార్కెట్లో సగటున యూనిట్‌ను రూ. 6కు కొనుగోలు చేసినా రూ.700 కోట్లకుపైగా ఖర్చు అవుతుంది. ఆ ఖర్చు మొత్తం మనమే భరించాల్సి ఉంటుంది. ఇది తెలంగాణ రాష్ట్రానికి అదనపు భారమే. ప్రస్తుత పరిస్థితుల్లో మంచినీటికి తెలంగాణలో కటకట లేదు. రిజర్వాయర్లలో తాగునీటి కోసం జల వనరులున్నాయి. భూగర్భ జలాలుకూడా పుష్కలంగా ఉన్నాయి. మరి ఇప్పుడు మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చే నీటితో మనకు ప్రయోజనం ఏంటనే అనుమానాలను నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. మనకు ఆర్థికంగా భారం కలిగించే ప్రతిపాదనను సిద్ధం చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయా? లేదా కర్ణాటకకు లోపాయికారిగా ప్రయోజనం చేకూర్చడమే దీని వెనుక ఉన్న మతలబా? అనే అనుమానాలు కూడా కలుగుతున్నాయి. మనకు ఉపయోపడని కరెంటును కొనుగోలు చేసి.. మహారాష్ట్రకు ఇవ్వడానికి రూ.700 కోట్ల వరకు ఖర్చు భారాన్ని మోయాల్సిన పరిస్థితే వస్తే మన కరెంటు మహారాష్ట్రకు వెళ్లినట్టే.

ప్రజాపాలన లబ్ధిదారులే టార్గెట్

- అభయహస్తం దరఖాస్తుల్లో తప్పులున్నాయంటూ కాల్స్
- ఆరు గ్యారెంటీలను ఆశచూపి బురిడీ
- బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు తెలుసుకుని.. డబ్బులు దండుకుంటున్న సైబర్ నేరగాళ్లు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ప్రజాపాలన దరఖాస్తుదారులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ అధికారులమని నమ్మబలుకుతూ.. దరఖాస్తులో తప్పులున్నాయని కాల్స్ చేస్తున్నారు. అనంతరం వారి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు తెలుసుకుని డబ్బులు దండుకుంటున్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడంతో బాధిత మహిళ దాదాపు రూ.లక్ష వరకు నష్టపోయింది. ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో ఎక్కువ మంది మహిళలే ఉండటంతో వారికి 6 గ్యారెంటీలను ఆశచూపి దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు గోతికాడ నక్కల్లా కాచుకొని కూర్చున్నారని, ఈ తరహా నేరాలపై రాష్ట్ర ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు చెప్పకండి

'మీరు 6 గ్యారెంటీలకు అర్హత సాధించారు. వెంటనే మీ పేరు, రశీదు వివరాలు, ఫోన్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పండి. మీకు 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నట్టు నిర్ధారిస్తూ ఓ లింకును పంపాము. దానిని క్లిక్ చేసి, మీ ఫోన్‌కు వచ్చే ఓటీపీ చెప్పండి' అంటూ ఎవరైనా కాల్ చేస్తే ఎలాంటి వివరాలను చెప్పొద్దని పోలీసులు సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్లే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట కాల్స్ చేస్తున్నారని, వారి మాయలో పడొద్దని చెప్తున్నారు. దరఖాస్తు చేస్తున్న 6 గ్యారెంటీల్లో ఎవరు ఎన్నింటికి అర్హత సాధించారనే విషయాన్ని నేరుగా ప్రజాపాలన వెబ్‌సైట్‌లో లేదా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, పంచాయతీ, వార్డు అధికారులే తెలియజేస్తారని వివరిస్తున్నారు. కేటుగాళ్ల మాయమాటలను నమ్మి వారు అడిగిన వివరాలను చెప్తే బ్యాంకు ఖాతాలోని నగదును పూర్తిగా దోచేస్తారని స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా https:// cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

వ్యవసాయ మోటర్లకు జియో ట్యాగింగ్

మొదటిపేజీ తరువాయి...

అక్షాంశాలు, రేఖాంశాల ప్రకారం అక్కడ ఒక వ్యవసాయ మోటర్ ఉందనేది యాప్‌లో నిక్షిప్తమవుతుందని చెప్తున్నట్టు సమాచారం. దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్, సబ్‌స్టేషన్, డివిజన్ పరిధిలో ఉన్న అన్ని వ్యవసాయ మోటర్ల మ్యాపింగ్ తయారవుతుంది. మొబైల్ యాప్‌లో మ్యాపింగ్ ఆఫ్ అగ్రికల్చర్ సర్వీసెస్ అనే క్యాటగిరీలోనే ఈ జియో ట్యాగింగ్ చేయాలని అధికారులు సిబ్బందికి వివరిస్తున్నారు. రైతులకు కూడా జియో ట్యాగింగ్ గురించి వివరించి సిబ్బందికి సహకరించేలా చూడాలని ఆదేశిస్తున్నారు.

అధికారులు గప్‌చుప్

అకస్మాత్తుగా వ్యవసాయ మోటర్లకు జియో ట్యాగింగ్ చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఈ మధ్య కాలంలో కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఎఫ్ఆర్‌బీఎంలో 0.5 శాతం అదనపు రుణాలు తీసుకోవడానికి అనుమతిచ్చింది.

ఈ నేపథ్యంలో మోటర్లకు మీటర్లు పెట్టే క్రమంలో ఇలా జియో ట్యాగింగ్ మొదలుపెట్టారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మోటర్లకు మీటర్లు పెట్టిన తర్వాత జియో ట్యాగింగ్ చేసినట్టు సమాచారం. తెలంగాణలో జియో ట్యాగింగ్ చేసిన తర్వాత మీటర్లు పెడుతారని ప్రచారం జరుగుతున్నది. జియో ట్యాగింగ్ ఆదేశాలు కేంద్రం నుంచి వచ్చాయా? లేక రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమా? అనే దానిపై విద్యుత్తు శాఖ అధికారులెవరూ నోరు మెదపడం లేదు.

జియో ట్యాగింగ్ అంటే?

ప్రతి వ్యవసాయ మోటర్ కనెక్షన్‌ను ఒక యాప్‌లో నమోదుచేయటం ద్వారా జియో ట్యాగింగ్ చేస్తారు. దీనివల్ల అక్షాంశాలు, రేఖాంశాలతో సదరు వ్యవసాయ మోటర్ ఎక్కడ ఉన్నదో గుర్తించవచ్చు. ఇలా ఒక సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని వ్యవసాయ మోటర్లను నమోదు చేస్తే.. అది మ్యాపింగ్ అవుతుంది. ఇలా సబ్‌డివిజన్, జిల్లా, రాష్ట్రం మొత్తం మ్యాపింగ్ చేయవచ్చు. దీనివల్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉండే మోటర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి? ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ కింద ఎన్ని మోటర్లు ఉన్నాయి? ఎక్కడ లోడ్ ఎక్కువ ఉన్నది? అనే సమాచారమంతా తెలుస్తుంది. అలాగే విద్యుత్తు వినియోగం, సాంకేతిక ఇబ్బందులు కూడా తెలుస్తాయి. మోటర్లతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, ఫీడర్లు ఇలా అన్నింటికీ ట్యాగింగ్ చేయవచ్చు.

తప్పులు లేకుండా 'ప్రజాపాలన' డాటా

- అన్ని శాఖలు పంచుకొని లోపాలు సరిదిద్దాలి
- సబ్ కమిటీ సమావేశంలో మంత్రుల ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు కావాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. డాటాను సీజీజీతో పాటు ఐటీ, ఇతర శాఖలు పంచుకొని, ఏవైనా లోపాలు ఉంటే సవరించాలని సూచించింది. ప్రజాపాలనపై నియమించిన సబ్ కమిటీ శుక్రవారం సచివాలయంలో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజాపాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? డాటా ఎంట్రీ ఎంత వరకు పూర్తయింది? ఐదు గ్యారెంటీలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల్లో గ్యారెంటీ వారిగా వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? తదితర అంశాలపై చర్చించారు. సీనియర్ అధికారులు ఐదు గ్యారంటీల అమలుకోసం యాక్షన్ ప్లాన్ చేయడానికి అభిప్రాయాలు తెలిపారు. ఐదు గ్యారెంటీల లబ్ధి పొందడానికి అసలైన దరఖాస్తుదారుల ఎంపిక విధానం గురించి మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలన దరఖాస్తు డాటా సేకరణలో కానీ, ఎంట్రీలో కానీ ఎవరూ దరఖాస్తుదారులను ఓటీపీ అడగలేదని మంత్రులు స్పష్టం చేశారు. ఓటీపీ అనే అంశం దరఖాస్తులోనే లేదని, ఎవరైనా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి దరఖాస్తుదారులను ఓటీపీ అడిగితే ఇవ్వవద్దని కోరారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరస్తులు అడిగే ఓటీపీకి, ప్రజాపాలనలో సేకరించిన దరఖాస్తులకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.

రద్దుల బాటలో మార్కెట్ కమిటీలు?

- ఇప్పటికే అంతర్గతంగా చర్యలు ప్రారంభం
- క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి
- ప్రస్తుత చట్టంలో మార్పులు చేయాలి
- రాష్ట్రంలో 193 వ్యవసాయ మార్కెట్ కమిటీలు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ఇప్పటికే కార్పొరేషన్ల చైర్మన్లను తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం, వ్యవసాయ మార్కెట్ కమిటీలను కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం 193 వ్యవసాయ మార్కెట్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన కమిటీలే కొనసాగుతున్నాయి. వాటిని తొలగించి కాంగ్రెస్ నేతలతో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

రద్దు సులువు కాదా?

మార్కెట్ కమిటీలను రద్దుపై వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు మొదలుపెట్టినట్టు సమాచారం. అయితే, కార్పొరేషన్ల చైర్మన్లను తొలగించిన మాదిరిగా ఒక్క జీవోతో మార్కెట్ కమిటీలను తొలగించడం సాధ్యం కాదని మార్కెటింగ్ శాఖ వర్గాలు చెప్తున్నాయి. ఈ కమిటీలను తొలగించాలంటే ప్రస్తుతం అమలులో ఉన్న మార్కెటింగ్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. ఇందుకు క్యాబినెట్ అనుమతితోపాటు అసెంబ్లీ ఆమోదం పొందాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీల చట్టంలో పలు మార్పులు చేసింది. మార్కెట్ కమిటీల పదవీ కాలాన్ని మూడేండ్ల నుంచి ఏడాదికి కుదించింది. డైరెక్టర్ల సంఖ్యను 18కి పెంచింది. చైర్మన్ పదవీ కాలాన్ని రెండేండ్లుగా నిర్ణయించింది. ఆ తర్వాత ఆరు నెలల చొప్పున రెండుసార్లు పదవీకాలాన్ని పొడిగించుకొనే అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం కమిటీలను రద్దు చేయాలంటే ఏదో ఒక అంశంతో చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అంతేగానీ నేరుగా రద్దు చేసే అవకాశం లేదని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్తుందనేది ఆసక్తిగా మారింది.

దళితబంధు కొనసాగించాల్సిందే..

- వెంటనే నిధులు విడుదల చేయాలి
- భూపాలపల్లి, హన్వాడలో లబ్ధిదారుల నిరసన

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 12 (నమస్తే తెలంగాణ)/హన్వాడ: దళితబంధు పథకాన్ని కొనసాగించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు భూపతి రాజు మాట్లాడుతూ.. దళితులను రాజు చేయడమే లక్ష్యంగా పాలకులు పనిచేయాలే తప్ప దిగజార్చేలా ఉండకూడదని సూచించారు. దళితబంధును కొనసాగించి అర్హులైన లబ్ధిదారులందరికీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మార్పు: రోడ్డెక్కిన దళితులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ర్యాలీ తీస్తున్న లబ్ధిదారులు

హన్వాడలో లబ్ధిదారుల నిరసన

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల పరిషత్ కార్యాలయం ఎదుట దళిత నాయకులతో కలిసి లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ సర్కారు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. హన్వాడ మండలంలో ఎంపికైనవారికి నిధులు ఇవ్వాలని కోరారు.

'గృహలక్ష్మి' రద్దుపై మహిళల నిరసన

- సిద్దిపేట జిల్లాలోని నారాయణరావుపేటలో ఆందోళన

నారాయణరావుపేట, జనవరి 12 : గృహలక్ష్మి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వివిధ గ్రామాల మహిళలు బైఠాయించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇచ్చిందని అన్నారు. తాము ఇప్పటికే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించుకున్నామని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. పెండింగ్‌లో బిల్లులను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతకాకపోతే గద్దె దిగిపోవాలన్నారు.

మార్పు: నెరవేరని సొంతింటి కల

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేటలో బైఠాయించిన మహిళలు

ఢిల్లీకి సీఎం రేవంత్

- పార్టీ పెద్దలతో కీలక భేటీలు
- రోజంతా బిజీబిజీ?

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే, గవర్నర్ కోటాల్లో ఎమ్మెల్సీల ఎంపికతో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించడానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. శనివారం ఉదయం పార్టీ పెద్దలతో కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ నెల 15న రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన నేపథ్యంలో ఆలోపే ఎమ్మెల్సీల భర్తీపై పార్టీ పెద్దలతో చర్చించి ప్రకటించనున్నారు. శనివారం ఉదయం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో తుది విడతగా చర్చించి, ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలు, నామినేటెడ్ పోస్టుల ఆశావహుల పేర్లను ప్రకటించనున్నారు. కాగా, తన ఢిల్లీ పర్యటన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్టు తెలిసింది. కొందరు ఆశావాహులు నామినేటెడ్ పదవుల కోసం రేవంత్ ఢిల్లీలో ఉన్న సమయంలో అక్కడికి వెళ్లిమరీ లాబీయింగ్ చేస్తుండటంతో ఈ ఆదేశాలు ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

19న 'హలోలండన్'కు

సీఎం రేవంత్ ఈ నెల 19న బ్రిటన్‌లో జరుగనున్న 'హలో లండన్' కార్యక్రమానికి హాజ రుకానున్నారు. హెస్టన్ హైడ్ హోటల్‌లో సాయంత్రం 6.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు తెలంగాణ డయాస్పోరా ఆర్గనైజేషన్స్ కోఆర్డినేటర్ గంపా వేణుగోపాల్ తెలిపారు.

రెండేండ్లలో నల్లగొండ ప్రాజెక్టులను పూర్తిచేయాలి

- మంత్రి ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): నల్లగొండ జిల్లా రైతాంగానికి సాగునీళ్లు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, రెండేండ్లలో ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి సచివాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయసముద్రం (బ్రాహ్మణవెల్లెంల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌ను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ కాలువలు, వరద కాలువకు మరమ్మతులు చేపట్టాలని, బెడ్, సైడ్స్ లైనింగ్ పనులను ఈ ఏడాదిలోనే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ రాహుల్‌బొజ్జా, ఈఎన్సీ మురళీధర్‌రావు, చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

- మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): భవిష్యత్తు తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషిచేయాలని అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. తన కార్యాలయంతో పాటు నివాసంలోనూ వీలైనంతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించనున్నట్టు శుక్రవారం విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. DISTRICT JUDGE CUM METROPOLITAN SESSION JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA.
O.S.No. 10 OF 2024
Between:
Thakur Priyadarshini & 2 others ..Plaintiffs
AND
The MRO, Kapra Municipality, & 4 others ...Defendants
To,
All others concern.
Please, take notice that the above-named plaintiffs, as the legal heirs of late Thakur Anil Kumar, filed the above suit, for DECLARATION. The above said suit is posted on 12-02-2024 for appearance of the general public. If any person/s interest or claim hereby required to appear before the above said Court on 12-02- 2024 at 10:30 AM failing which the matter will be decided as per record.
(BY ORDER OF THE COURT)
Sd/- G.V.R.V. REDDY
Advocate
6-3-609/10, ANAND NAGAR, Hyderabad-4. (9849030620)